విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 16, డిసెంబర్ 2023

సీఎం చేస్తున్న ఆరోగ్య శ్రీ ప్రకటన నమ్మశక్యంగా లేదు

- ఉట్టికెక్కలేనమ్మ స్వర్గాని కెక్కునా..!
- రూ. వెయ్యి కోట్లు బకాయి పెట్టుకుని మళ్లీ రూ.25 లక్షల వైద్యం ఉచితమా...?
- సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు ఎద్దేవా

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: తండ్రి దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని తనయుడు సీఎం జగన్ నీరుగార్చుతున్నాడని సీపీఐ నగర కార్య దర్శి శ్రీరాములు విమర్శించారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద ఆపార్టీ నాయకులతో కలసి మీడియతో మాట్లా దారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ రోగులకు 25 లక్షల రూపాయల వరకు వైద్యం ఉచితంగా అంది స్తామని ప్రకటించడం నమ్మశక్యంగా లేదన్నారు. నాలుగున్న రేళ్ళలో ఆరోగ్యశ్రీ పథకం అమలులో ఉన్న ఆసుపత్రు లకు సుమారు 1000 కోట్ల రూపాయలు బకాయి ఉందని దీంతో అనేక ప్రాంతాల్లో కార్పొరేట్ ఆసుపత్రులు పేద ప్రజల నుండి అక్రమంగా డబ్బు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. దీంతో నిరుపేద రోగులు నానా ఇబ్బందులు పడుతు న్నారని అసహనం వ్యక్తం చేశారు. సీఎం ఆరోగ్యశ్రీపై చేస్తున్న ప్రకటనలు ఉట్టికెక్క లేనమ్మ స్వర్గాని కెక్కునా అన్న చందంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి లో మెరుగైన వైద్యం అందించి, మందులు అందుబాటులో ఉంచితేనే పేదోళ్లకు సరైన వైద్యం అందుతుం దన్నారు. వెంటనే ఆరోగ్య శ్రీ పథకం క్రింద ఆసుపత్రులకు రావాల్సిన బకాయి సొమ్ము విడుదల చేయాలని కోరారు. 25 లక్షల రూపాయలు ఖర్చు అయ్యే ఆరోగ్య శ్రీ వైద్య ప్రకటన వచ్చే ఎన్నికల వ్యూహం లో భాగమేనని ఘాటుగా విమర్శిం చారు. కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు రమణ, అల్లి పీర, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్య దర్శి సంతోష్ కుమార్, నాయకులు లిఖిల్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీని సక్రమంగా అమలుచేయాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఆరోగ్యశ్రీ పథకం కింద పేదల నుండి అక్రమంగా డబ్బు వసూలు చేస్తున్న మల్టీ స్పెషా లిటీ ఆసుపత్రుల్లో యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు డిమాండ్ చేశారు. ఆపార్టీ నగర సహాయ కార్యదర్శులు రమణ, అల్లిపీర, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్,నాయకులు లుఖిల్, శ్రీనివాసులు శు క్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ దేవిని కలిశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మట్లాడుతూ నిరు పేదలు అనారోగ్యాల బారిన పడితే ఇతర రాష్ట్రా లకు వెళ్లకుండా ఉన్న ఊళ్ళోనే ఉన్న ఆసు పత్రుల్లో మెరుగైన వైద్యం పొందడానికి ఆరోగ్య శ్రీ పథకం వరంలా ఏర్పాటైందని అన్నారు. అలాంటి పథకాన్ని నగరంలో కొన్ని కార్పొరేట్ ఆసుపత్రులు నీరుగార్చుతున్నాయని రోగుల నుండి డబ్బు అదనంగా వసూలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఇటీవల స్నేహలత నర్సింగ్ హోమ్‌లో నార్మల్ డెలివరీకి 18 వేల నుండి రూ.24 వేలు వసూలు చేశారని ఈ విషయంపై ఇప్పటికే ధర్నా చేశామని గుర్తు చేశారు. బాధితులు చెల్లించిన సొమ్ము వాపసు ఇప్పిస్తామని చెప్పారని.. అయితే ఇవ్వలేద న్నారు. ఇటీవల కేరళ రాష్ట్రంలో కొవిడ్ కేసులు ప్రబలు తున్నట్లు సోషియల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతు న్నాయని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యాక్సినేషన్‌ను పున రుద్ధరించాలని కోరారు. స్పందించిన వైద్య ఆరోగ్యశాఖ అధికా రిని డాక్టర్ దేవి మట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ పథకం అమలులో ఉన్న ఆసుపత్రులపై ప్రత్యేక నిఘా ఉంచామని ఎక్కడ అవినీతి చోటుచేసుకుంటే వెంటనే ఆయా ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తపాలా సిబ్బంది డిమాండ్లు నెరవేర్చాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో అధికారులు, ప్రభుత్వం విఫలమైందని తపాలా శాఖ ఉద్యో గులు నాలుగో రోజు స్థానిక తపాలా కార్యాలయం నుంచి తాహసిల్దార్ కార్యాలయం వరకు నిం సన ర్యాలీ చేపట్టారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ 7వ వేతన కమిటిలో అమలుకాని అంశాలపై ఇప్పటికి మూడంచెల ప్రోగ్రాం పూర్తి చేసామని, తపాలాశాఖ ఉన్నతాధికారులు చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. సివిల్ సర్వెంట్ హెూదా వెంటనే ఇవ్వాలని, 8 గంటల పని కల్పించి, 12, 24 అదనపు సర్వీస్ ఇంక్ర మెంట్లు మంజూరు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ లక్షలకు పెంచి, గ్రాట్యూటి 5 లక్షలకు పెంచా లని, కుటుంబ సభ్యులతో సహా వైద్య సౌకర్యం కల్పించడంతో పాటు కమలేష్ చంద్ర కమిటీ సిఫార్స్ వేసిన బంచింగ్ అమలు చేయాలన్నారు.

ప్రభుత్వ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలి...

- పెండింగ్ కాస్మోటిక్ చార్జీలు రూ.1.50 కోట్లు విడుదల చేయాలి
- మెస్ చార్జీలను రూ.1400 నుంచి రూ.1800కు పెంచాలి..
- జిల్లావ్యాప్తంగా ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలి
- హాస్టల్ మరమ్మతుల కోసం నిధులు విడుదల చేయాలి....
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురంలో ధర్నా

విశాలాంధ్ర- రాయదుర్గం అర్బన్: ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం పట్టణంలో ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, కోశాది కారి హనుమంతు రాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు గతేడాది డిసెంబర్ నుండి ఇప్పటివరకు కాస్మోటిక్ చార్జీలు రాష్ట్ర ప్రభుత్వం అందించలేదని, ఒక్కో విద్యార్థికి రూ.150లు చొప్పున ప్రతినెల చెల్లించేవారనీ, అలా జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణం గా పెండింగ్లో ఉన్న కాస్మోటిక్ ఛార్జీలు 1కోటి50 లక్షల రూపాయలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్లో మెనూ మాత్రం విపరీతంగా పెంచి.. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచ లేదని తెలిపారు. ప్రస్తుతం ఇస్తున్న మెస్ చార్జీలు 1400 విద్యార్థులకు ఏమాత్రం సరిపోవని, రూ.1800కు పెంచాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో మరమ్మతుల కోసం నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశా ఇంతవరకు ఒక్క రూపాయి విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహించడంపై మండిపడ్డారు. తక్షణమే హాస్టల్ మరమ్మత్తుల కోసం నిధులు విడుదల చేయాలన్నారు. ఐదేళ్లకు ఒకసారి ప్రతి విద్యార్థికి ట్రంకు పెట్టెలు ఇవ్వాల్సి ఉన్నా ఇంతవరకు ఎక్కడా ఇవ్వలేదని తెలి పారు. ప్రస్తుత చలికాలంలో విద్యార్థులకు బెడ్ షీట్లు మాత్రమే ఇచ్చారనీ, తక్షణమే కార్పెట్లు ఇవ్వాలని, ప్రతి హాస్టల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం వర్షాకాలం వల్ల విద్యార్థులకు జ్వరాలు వస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దోమతెరలు అందజేయాలని కోరారు. జిల్లావ్యాప్తంగా ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టుల భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఈనెల 20వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం దగ్గర మహా ధర్నాకు పిలుపునిస్తామని హెచ్చ రించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు అభిషేక్, అంజనేయులు, నాయ కులు మల్లికార్జున, మంజు, కార్తిక్, భరత్ పాల్గొన్నారు.

దోమతెరలు, ట్రంకుపెట్టెలు ఇవ్వాలి ..

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమణయ్య

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్లో నెల కొన్న సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ శుక్రవారం ఉరవకొండ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఏఐ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు గత సంవత్సరం డిసెంబర్ నుండి ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ ఛార్జీలు రూ.1కోటి50 లక్షలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు చందు, మంజు మండలాధ్యక్షుడు హారుణ్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

తక్కువ నీటితో సాగయ్యే పంటలవైపు మొగ్గు చూపాలి..

- జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ప్రస్తుత కరువు పరిస్థితిలో తక్కువ నీటితో సాగయ్యే పంటలను సాగు చేసేలా రైతులకు తెలియజేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిసిసిబి చైర్ పర్సన్ లిఖిత పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్లో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు నైరుతి రుతుపవ నాల వల్ల జిల్లాలో మైనస్ 22 మిల్లీమీటర్ల వర్షపాతం తక్కువగా నమోదు అయిం దని, అక్టోబర్ నుంచి ఈ నెల 14వ తేదీ వరకు మైనస్ 35.5 మిల్లీ మీటర్ల వర్ష పాతం తక్కువగా నమోదు అయిందన్నారు. జిల్లాలో ప్రస్తుత పరిస్థితుల్లో పంటల పరిస్థితిపై అధికారులు అంచనా వేయాలన్నారు. రైతులకు, అధికారులకు మధ్య సమాచార లోపం ఉండరాదన్నారు. రబీలో ఈక్రాప్ బుకింగ్ చేపట్టాలన్నారు. క్షేత్ర స్థాయిలో మండలాల వారిగా సమావేశం నిర్వహించి రైతులకు ఈ క్రాఫ్ విషయమై తెలియజేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జాగ్రత్తగా ఎరువులను సరఫరా చేయా లన్నారు. పాత స్టాక్ కొత్త ధరలు వసూలు చేయరాదని, పాత స్టాకు పాత ధరలే వసూలు చేసేలా ఉన్నతాధికారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు.

మాటఇచ్చి మడమ తిప్పిన వైసీపీ ప్రభుత్వం..

అంగన్వాడీలను తక్షణమే న్యాయం చేయాలి
సీపీఐ, సీపీఎం, జనసేన నాయకులు సంపూర్ణ మద్దతు.

విశాలాంధ్ర-పామిడి : అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ నాలుగవ రోజు శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వంట వార్పుతో నిరసన తెలిపారు. సమ్మెకు పామిడి సిపిఐ, సిపిఎం, జనసేన. నాయకులు సంపూర్ణ మద్దతు పలికారు. సీపీఐ జిల్లా సమితి నెంబర్ రహీం మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి మాట ఇచ్చి అంగన్‌వాడీలకు మొండిచేయి చూపడం అన్యాయం అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యుటీ ఇవ్వాలని, గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన సెంటర్ అద్దెలు, టిఏ బిల్లులు తక్షణం చెల్లించాలని, ఆయాల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచి. రాజకీయ జోక్యాన్ని నివారించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు ప్రమోషన్లు కల్పించాలని తెలియజేశారు. అంగన్వాడి కార్యకర్తలకు సిపిఐ పార్టీ అన్ని విధాలుగా మద్దతు తెలుపుతుందని విలేకరుల సమావేశంలో తెలియజేశారు. సిపిఎం జిల్లా రైతు కమిటీ నెంబర్ అనిమిరెడ్డి, జనసేన సమన్వయకర్త గుంతకల్ నియోజకవర్గం వాసగిరి మణికంఠ మాట్లాడుతూ ఎన్నికల ముందు తలపై చేతులు పెట్టి బుగ్గలు నిమిరి అండగా ఉంటానని చెప్పి మాయచేశారు... నేడు అంగన్వాడీల తమ న్యాయమైన కోరికలను అడుగుతుంటే ప్రభుత్వం అనిచివేత ధోరణి అవలంభించడం సిగ్గుచేట న్నారు. ప్రతి పనికి పోలీసులను ఉసిగొల్పి పబ్బం గడుపుకోవడం వారికి తెలిసిన విద్య అన్నారు. అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ జనసేన, సిపిఐ, సిపిఎం వామపక్ష పార్టీలు మీకు అండగా ఉంటాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగరాజు, కల్లూరు చౌడప్ప, గఫూర్ టైలర్, ఎర్రగుడి రాముడు, మహిళా సంఘం అధ్యక్షురాలు భారతి, సిపిఎం నాయకులు, కార్యకర్తలు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యాడికిలో మద్దతు తెలుపుతున్న టీడీపీ నాయకులు

శెట్టూరులో అధికారికి వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

గ్రూప్ వన్ గ్రూప్ టు అభ్యర్థులకు వయో పరిమితిని 42 నుండి 44కు పెంచాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : ఏపీపీఎస్సీ ద్వారా విడుదల చేసిన నోటిఫికేషన్‌లో అభ్యర్థుల వయోపరిమితి 42 నుంచి 45 ఏళ్లకు పెంచాలని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్య దర్శులు సంతోష్ కుమార్, కుళాయిస్వామి ప్రభుత్వాన్ని కోరారు. ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రూప్-2 ఉద్యోగాలకు ఇదే మొదటి నోటిఫికేషన్ కావడంతో నిరుద్యోగుల ఇబ్బందులు గమనించి వయోపరితిని 45 ఏళ్లకు పెంచాలని కోరారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో గరిష్ట పరిమితి 44 సంవత్సరాలుగా ఉందని గుర్తు చేశారు. నాలుగేళ్ల నుంచి నోటిఫికేషన్స్ కోసం అభ్యర్థులు నిరీక్షించా రని, ఎన్నికలు సమీపిస్తున్నప్పుడు పోస్టుల భర్తీకి 5 సంవత్సరాలగా నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎన్నికల ముందు హడావిడిగా విడుదల చేసి నిరుద్యోగ ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే డీఎస్సీ ఎందుకు విడదల చేయలేదు? అని ప్రశ్నించారు.పైగా యూనివర్శిటీ ప్రొఫెసర్ పోస్టు లకు నోటికేషన్ ఇచ్చిన రోస్టర్ పాటించకుండా రాజకియం చేయా లని చూస్తున్నారు. రాష్ట్రంలో గ్రూప్-1 ప్రిలిమ్స్ మార్చి 17న, గ్రూప్ -2 ప్రిలిమ్స్ ఫిబ్రవరి 25 న జారుతాయని ఏపీపీఎస్సీ ప్రకటించింది. ఆ తరువాత మెయిన్స్‌కు 3 నుంచి 6 నెలల సమయం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో ప్రిలిమ్స్ మాత్రమే జరుగుతాయి. ప్రిలిమ్స్ ఫలితాలు ఎన్నికలు తరువాతే వచ్చే అవకాశం ఉంది. విద్యార్థులకు సరైన సమయం ఇవ్వకుండా తొందరగా పరీక్షలు ఏర్పాటు చేయడం సరైనది కాదన్నారు. ప్రస్తుతం వైసీపీ అధికారంలో పరీక్షలు నిర్వహించి రేపు మరి ప్రభుత్వం మారితే విద్యార్థుల పరిస్థితి ఏంటని ధ్వజమెత్తారు. ప్రిలిమ్స్ పరీక్షా తేదీని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మెగా డీఎస్సీ విడుదల చేసి, యూనివర్శిటీ నియా మకాలలో రోస్టర్ సక్రమంగా పాటించాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య, ఏఐఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వంశి, నగర ఆఫీస్ బేరర్లు శ్రీనివాస్,దేవ, శ్రీకాంత్, లిఖిల్ పాల్గొన్నారు.

మూడ్రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించాలి

- లేనిపక్షంలో ధర్నా చేస్తాం
-ధర్మవరం టిక్కెట్ కోసం శ్రీరామ్ రూ.20 కోట్లు డిపాజిట్ చేశారు...
- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గంలో 33 రోడ్ల పను లకు 2018లో కాంట్రాక్టు దక్కిం చుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత చిన్నాన్న ఎల్. నారా యణ చౌదరి నిర్మాణ సంస్థ ఎస్కేసీ కంపెనీ త్వరితగతిన నిర్మాణ పనులు ప్రారంభించక పోతే పరిటాల సునీత, కాంట్రాక్టర్ ఇంటి ఎదుట ధర్నా చేస్తామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. రాప్తాడు అభివృద్ధి పనులపై శు క్రవారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలో 33 గ్రామాల్లో రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి కరపత్రాలు కూడా పంపిణీ చేయబోతున్నామన్నారు. పరిటాల కుటుంబం రాప్తాడులో వచ్చి వెళ్ళే మేఘాలు లాంటి వాళ్ళన్నారు. రాబోయే వంద రోజుల్లో వంద కిలోమీటర్లు నియో జకవర్గం పరిధిలో రోడ్డు నిర్మాణ పనులు యుద్ద ప్రాతిపదికన చేపట్టాలని ప్రణాళికలు రూపొందించా మన్నారు. 25 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు మేలుచేయలేని రాప్తాడుకు పరిటాల కుటుం బం అవసరం లేదన్నారు. 2024 ఎన్ని కల్లో రాప్తాడు నుంచే పోటీచేసి.. మరోసారి అసెంబ్లీలో అడుగు పెడతానన్నారు. పరి టాల శ్రీరామ్ ధర్మవరం ఎమ్మెల్యే టికెట్ కోసం రూ.25 కోట్లు చంద్ర బాబు వద్ద డిపాజిట్ చేశాడని అన్నా రు. రాప్తాడు ఎమ్మెల్యే ప్రభుత్వం నుం చి నిధులు తీసుకు రాలేకపోయాడం టూ పరిటాల సునీత మాట్లాడడం హాస్యా స్పదమని డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా దాదాపు రూ.2500 కోట్ల పేదలకు జమచేసిన ప్రభుత్వం మాదన్నారు. పరిటాల సునీత మంత్రిగా ఉన్న సమ యంలో ఏకంగా రూ.800 కోట్లతో టెండర్లు పిలిచి రూ.20 కోట్ల పనులు చేసి రూ.40 కోట్ల బిల్లులు చేసుకున్నారన్నారు. తోపుదుర్తి రిజర్వాయర్‌కు సంబం ధించి బాధిత రైతులకు న్యాయం చేసి పనులు మొదలు పెడతామన్నారు.

అనంతలో టీడీపీ జెండా ఎగురవేద్దాం

మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి,
- పరిశీలకులు రమణారెడ్డి..

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: అనంతపురం అర్బన్ నియో జకవర్గంలో టీడీపీ జెండా ఎగరేద్దామని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ కార్యా లయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. అర్బన్ పరిశీలకుడు రమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ ఈనెల 20న విశాఖపట్నంలో నిర్వహించే యువగళం ముగింపుసభను పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో రాష్ట్రంలో అనంతపురం నియోజకవర్గాన్ని మొదటిస్థానంలో నిలపాలన్నారు. ఇందుకుగాను క్లస్టర్లు యూనిట్, బూత్ ఇంచార్జిలను సమన్వయం చేసుకొని వెళ్లా లన్నారు. 277 బూతులలో 100 శాతం నమోదు ఉండాలని, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి, గ్యారెంటీ కార్డులను అందజేయా లన్నారు. పనిచేయని బూత్ ఇంచార్జిలను పక్కన పెడతామన్నారు. పార్టీలో కష్టపడే వారికే పదవులు వస్తాయని, త్వరలో నియోజకవర్గ అభ్యర్థులను ప్రకటిస్తారని, విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లి గతంలో మనం చేసిన అంశాలను వివరించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే అనంత పురం నియోజకవర్గం పార్టీ పటిష్టంగా ఉందని, పెద్ద మెజారిటీతో విజయం సాధిస్తామన్నారు. నియోజకవర్గం ఇంచార్జ్ ప్రభాకర్ చౌదరి కష్టపడి పని చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మారుతి కుమార్ గౌడ్, సీనియర్ మైనారిటీ నాయకులు సాలార్ భాషా, తలారి ఆదినారాయణ, దాసరి శ్రీధర్, గాజుల అదెన్న, బంగి నాగ, మార్కెట్ మహేష్, వన్నూర్, ముక్తియార్, పోతుల లక్ష్మీనరసింహులు, జేయం భాష, గోపాల్ గౌడ్, రాజారావు, సురేంద్ర, వంకదారు వెంకటకృష్ణ, సైపుద్దీన్, డాక్టర్ లక్ష్మీప్రసాద్, గుర్రం నాగభూషణ, ఎస్ఎం భాష, చెరకు తోట పవన్, సాకే వెంకటేష్, అజీజ్, మనోహర్, తెలుగు మహి ళలు స్వప్న, విజయ శ్రీరెడ్డి, బుల్లె శివ బాల, సంగా తేజస్విని, సరళ, దలవాయి రమాదేవి, శరీన, హసీనా, పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు బద్దలుకొట్టిన సచివాలయం సిబ్బంది

విశాలాంధ్ర-శెట్టూరు: ఉన్నతాధికారుల సూచనలతో సచివా లయ, రెవిన్యూ సిబ్బంది శుక్రవారం మండల వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు ఫోన్ చేసి కేంద్రాల తమకు తాళాలు అప్పగించాలని కోరారు. అయితే యూనియన్ పెద్దలు తమకు ఎటువంటి ఆదేశాలు ఇవ్వనందున తాళాలు ఇచ్చే ప్రసక్తే లేదని కార్యకర్తలు తేల్చిచెప్పడంతో రెవిన్యూ సిబ్బంది సహకారంతో పలు అంగన్‌వాడీ కేంద్రాలకు ఉన్న తాళాలను సచివాలయ సిబ్బంది పగులగొట్టి మరో తాళం వేస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో వండిన మధ్యాహ్నం భోజనం తీసు కొచ్చి అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నపిల్లలకు అన్నం వడ్డించారు. సెంటర్‌లో స్టాక్ రికార్డులు నమోదు చేసుకున్నారు. అంగ న్వాడీల సమ్మెతో నాలుగు రోజులుగా చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం నిలిచిపోయింది. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాదమ్మ, వీఆర్వో తిప్పేస్వామి, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్‌లో జాతీయస్థాయికి ఎంపిక

విశాలాంధ్ర -జెఎన్‌టీయూఏ: శ్రీ బాలాజీ ఎంబీఏ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంబీఏ చదువుతున్న కే.కృష్ణ అనే విద్యార్థి సౌత్ జోన్ ఫెన్సింగ్ టోర్నమెంట్లో జేఎన్‌టీయు యూనివర్శిటీ అనంతపురం తరపున మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో ఎంజీఎం యూనివర్సిటీలో ఈ నెల 23 నుండి 26 వరకు జాతీయస్థాయి పోటీలకు ఎన్నికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం సుబ్బారావు తెలి పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థి కృష్ణను బాలాజీ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు మాజీ మంత్రి డా.పల్లె రఘు నాథ్ రెడ్డి, కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం సుబ్బా రావు, విభాగాధిపతి సునీల్ కుమార్, రాఘువేంద్ర, వ్యాయామ అధ్యాపకుడు శత్రుఘ్న, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

అంతరాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు..

విశాలాంధ్ర-చిలమత్తూరు: నలుగురు అంతరాష్ట్ర గంజాయి రవాణా ముఠా సభ్యులు అరెస్టు చేసి సుమారు ఎనభై లక్షలు విలువచేసే 492 కేజీల గంజాయి, ఒక కంటైనర్ లారీ ఒక ఐచర్ లారీ స్వాదీనం చేసుకున్నట్లు సత్యసాయిజిల్లా ఎస్పీ మాదవ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం చిలమత్తూరు పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లతో కేసు వివరాలు తెలిపారు. హైదరాబాద్ వైపు నుండి బెంగుళూరుకు వెళ్తున్న కంటైనర్ వాహనంలో వస్తున్న డ్రైవర్ పోలీస్ వారిని చూసి వాహనాన్ని కొంత దూరంలో ఆపి తనతో పాటు ఉన్న మరో వ్యక్తితో పారిపోతుండగా చిలమత్తూరు ఎస్సై గంగాధం పట్టుకొని వాహనాన్ని తనిఖీ చేయగా అందులో సిక్రెట్ అరలో ఉన్న 246 పాకెట్లు (492 కేజీల) గంజాయిని సీజ్ చేశారు. శ్రీను. బీహార్ రాష్ట్రం ఆర్వాల్ జిల్లా మాలీ మండలం బీగానూ గ్రామానికి చెందిన మృత్యుంజయ, ఉత్తరప్రదేశ్‌కు చెందిన మొహమ్మద్ ఆపక్‌లను అరెస్టు చేశారు. కొద్ది దూరంలో ఈ ముఠాలో బాగస్వాములుగా గులాంజిలాని(యూపి), మొహమ్మద్ మోసిన్ (యూపి) గంగోత్రి దాబా సమీపంలో ఉండగా అరెస్టుచేసి వారి ఐచర్ వాహనాన్ని సీజ్ చేశారు. డీఎస్పీ కంజక్షన్ సిఐ వేణుగోపాల్ చిలమ త్తూరు ఎస్సై గంగాధర్, ఎస్సై గోపి, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ జే.హేమంత్ కుమార్‌లను ఎస్పీ ప్రశంసించారు. వారికి రివార్డు ఇస్తామని చెప్పారు.

వ్యక్తిని కాపాడిన పోలీసులకు ఎస్పీ సన్మానం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: బుక్కరాయ సముద్రం సమీపంలోని దేవరకొండపై నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు యత్నించి గాయాలపాలైన వ్యక్తిని కాపాడిన పోలీసులను ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సన్మానం చేశారు. కందకూరుకు చెందిన రమేష్ బాబు కుటుంబ కలహాల కారణంగా జీవితంపై విరక్తి చెంది నిన్న దేవర కొండపై నుంచీ కిందకు దూకి తీవ్రంగా గాయపడ్డాడు. బుక్కరాయ సముద్రం బ్లూకోల్ట్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, హెూంగార్డు వీర నారప్పలు వెళ్లి కొండ పైభాగంలోని ముళ్లపొదళ్లలో గాయాలతో ఉన్న రమేష్ బాబును భుజాలపై కిందకు మోసుకొచ్చారు. అంబులెన్స్ లో తరలించి ఆసుపత్రిలో చేర్పించి ప్రాణాలు కాపాడటాన్ని ఎస్పీ గుర్తించి ఇద్దరికీ నగదు రివార్డు, మెమొంటోలు అందజేశారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 16, డిసెంబర్ 2023

పోలింగ్ కేంద్రాలను స్నేహ కేంద్రాలుగా తయారు చేయడానికి ప్రణాళికలు పటిష్టంగా అమలు చేయాలి..

విశాలాంధ్ర-గోరంట్ల: పోలింగ్ కేంద్రాలను స్నేహ కేంద్రాలుగా తయారు చేయడానికి కార్యాచరణ ప్రణాళికలు పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు, శుక్రవారం జిల్లాలోని వివిధ పోలింగ్ స్టేషన్లలో, అలాగే కౌంటింగ్ కేంద్రాలలో స్థలాలను, మౌలిక వసతులపై సంబంధిత నియోజకవర్గ ఎన్నికల అధికారులకు దిశ దశ నిర్దేశించారు. కార్యక్రమంలో ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ టీఎస్ చేతన్, పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తిక్, పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖ పాల్గొన్నారు. నూతన జిల్లా ఏర్పడిన సందర్భంగా రాబోవు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ కేంద్రాలను గుర్తించడానికి ముందస్తు ఏర్పాట్లపైన గోరంట్ల పరిసర ప్రాంతాలలో గల కస్తూరిబా గాంధీ బాలికల విశ్వవిద్యాలయం మందలపల్లి విద్యాలయం, గోరంట్ల న్యూ మాంటీ స్సోరీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, గ్లోబల్ హైస్కూలు, గోరంట్ల జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా ఎస్పీ మాధవరెడ్డితో కలిసి పరిశీలించారు, అలాగే చిలమత్తూరు మండలంలోని టేక్ లోడ్ పాఠశాలను పరిశీలించారు. లేపాక్షి మండలంలోని చోళ సముద్రం, నాయిని పల్లి క్రాస్ నందు అంబేద్కర్ గురుకుల ఉన్నత పాఠశాలను పరిశీలించారు. డార్మెంటరీ రూము, వివిధ తరగతి గదులను పరిశీలించారు. ప్రిన్సిపాల్ రూము, ల్యాబ్‌లను పరిశీలించారు. 6.4 వెడల్పు, 15.4 పొడవు గలిగిన గదులను పరిశీలించారు. రెవెన్యూ వారు తయారుచేసిన మ్యాపులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఏ ఒక్క ఓటరు కూడా పోలింగ్ కేంద్రానికి చేరుకునేందుకు రెండు కిలోమీటర్ల కంటే ఎక్కువ ఉండరాదని చెప్పారు.

సమస్యలు పరిష్కరించమంటే.. ప్రత్యామ్నాయ మార్గాలు చూస్తారా..?

- అంగన్‌వాడీ మహిళల శాపం మీకు తగలక తప్పదు
- ధర్మవరం నియోజకవర్గ టీడీపీ బాధ్యుడు పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-బత్తలపల్లి: తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా వేతనం ఇస్తామంటూ అంగన్వాడీలకు మాట ఇచ్చిన సీఎం జగన్ ఇప్పుడు వారిపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ తెదేపా బాధ్యుడు పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం బత్తలపల్లి మండలం రాఘవంపల్లి, వేల్పుమడుగు, పోట్లమర్రి గ్రామాల్లో శ్రీరామ్ బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి.. టీడీపీ మ్యానిఫెస్టోలోని పథకాల గురించి వివరించారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఆర్థిక చేయూత కింద రూ.1500 ఇవ్వడంతో పాటు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా.. వారికి అమ్మకు వందనం పేరుతో 15వేలు ఆర్థిక సాయం చేయనున్నట్లు చెప్పారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు అందిస్తుందన్నారు. ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీలు మాత్రమే అంగన్‌వాడీలు అడుగు తున్నా రని.. వాటిని నెరవేర్చమని నాలుగున్నరేళ్లుగా పోరాటాలు చేసిన తరువాత వారు సమ్మెలోకి వెళ్లారన్నారు. వారితో చర్చలు జరిపి సమ్మె విరమింపజేయకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలు చూడటంపై, కలెక్టర్ల ద్వారా ఇతర ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చి బలవంతంగా సెంటర్లు తెరిపిస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కచ్చితంగా పరిష్క రిస్తుందన్నారు. మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు చల్లా శ్రీనివాసులు, రాఘవంపల్లి శీనా, వేల్పుముడు కేశవరెడ్డి, నాగార్జునరెడ్డి, మోహన్, రామాపురం కేశవ,చిత్రా నాగభూషణ పాల్గొన్నారు.

కొనసాగుతున్న న్యాయవాదుల దీక్షలు

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ హక్కు చట్టం ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27 ఆఫ్ 23ని వెంటనే రద్దు చేయాలని ధర్మవరం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సుబ్బారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణములో 3వ రోజు శుక్రవారం రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ దీక్షలకు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అనుచరులు డిష్ రాజు, తుంపర్తి పరమేష్, చంద్ర, అరవింద్ రెడ్డి నాయకులు కార్యకర్తలు దీక్షలో పాల్గొని, మద్దతు పలికారు. ఈ చట్టం గూర్చి ప్రజల్లోకి పూర్తి అవగాహన కల్పిస్తామని తెలిపారు. దీక్షలో న్యాయవాదులు రంగరాజు బట్ట,మహబూబ్ జాన్, బాబా ఫక్రుద్దీన్, వెంకటరామిరెడ్డి, మోహన్‌ఉన్నారని వారు తెలిపారు. మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు కలుపుతూనే ఉంటామని న్యాయవాదులు తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటాలు కొనసాగిస్తాం..

- నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ బ్యాంక్ సేవక్స్

విశాలాంధ్ర-ధర్మవరం: న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు తమ పోరాటాలను కొనసాగిస్తామని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ బ్యాంక్ సేవక్స్ నాయకులు తెలిపారు. కాయగూరల మార్కెట్ వద్ద గల ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట శుక్రవారం నాల్గవరోజు ఉద్యోగులు తమ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అబ్దుల్ మునాఫ్ మాట్లాడుతూ మూడ్రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం అన్నారు. 2016లో కమలేష్ చంద్ర కమిటీ రిపోర్ట్ ఇచ్చిన హామీలలో భాగంగా ఎనిమిది గంటల పని దినాన్ని సీనియర్ ఇంక్రిమెంట్లు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ 180 రోజుల సెలవులు దాచుకొని నగదుగా మార్చుకునే సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. 12,24,36 అదనపు సర్వీస్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, కుటుంబ సభ్యులతో సహా వైద్య సౌకర్యం కల్పించాలని, ఏడవ వేతన కమిటీలో జిడిఎస్లకు అమలుకాని అన్ని అంశాలను వెంటనే అమలు చేయాలని తెలిపారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సుబ్బాచారి, అమర్నాథ్ రెడ్డి, లక్ష్మీనారాయణ, షఫీ, నాగిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మనో హర్, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ అడుగుజాడల్లో నడవాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని బీజేపీ నాయకులు అరవింద్ రెడ్డి, డిష్ రాజు, దుస్సాకృష్ణ, జీ.చంద్ర, సూర్యనారాయణ, చింత జగదీష్, రాజారెడ్డి, గణేష్, రాము, రవి, అజయ్, నాగార్జున, నారాయణస్వామి, కాశీం, పోతులయ్య, శ్రీనివాసులు, సయ్యద్ బాబా తదితరులు తెలిపారు. భారత తొలి హోంశాఖ మంత్రి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశానికి సేవ చేసిన ఏ ఒక్కరినీ మరువరాదని పేర్కొన్నారు.

సూర్య హై స్కూల్ విద్యార్థుల దాతృత్వం

విశాలాంధ్ర-ధర్మవరం: ఇటీవల పట్టణంలోని రామ్ నగర్ లో చింతా రమణదాస్ కుమారుడు ధర్మతేజ ఆడుకొంటుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి పెద్ద ప్రమాదానికి గురై ..ప్రస్తుతం బెంగళూరులో చికిత్స పొందుతున్నాడు. ఈ వార్త సోషల్ మీడియాలో, వివిధ దినపత్రికల్లో రావడంతో స్పందించిన సూర్య హై స్కూల్ విద్యార్థులు, స్కూలు యాజమాన్యం హెచ్ఎం నరేంద్రబాబు ఆధ్వర్యంలో రూ.4 వేలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. విద్యార్థుల దాతృత్వం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

20 నుంచి ఉచిత కంప్యూటర్ శిక్షణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి షేక్ అబ్దుల్ ఖయ్యూం తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ డిసెంబర్ 20 నుండి డొమెస్టిక్ డాటా ఎంపీ ఆపరేటర్ అండ్ డాటా విత్ జీఎస్టి కోర్సులు ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ చేసిన వారు నమోదు చేసుకోవాలని తెలిపారు. శిక్షణ అనంతరం వీరికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. నిరుద్యోగ యువతీ యువకులు నేరుగా కళాశాల కానీ సెల్ ఫోన్ నెంబర్ 91822 88465కు సంప్రదించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం

ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి హారతిపడుతున్న మహిళ..

విశాలాంధ్ర-బుక్కపట్నం: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే వైసిపి ప్రభుత్వం గడపగడపకు ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని సిద్ధిరాంపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా సంక్షేమ పాలన సాగుతుందన్నారు. గడపగడపకు తిరిగి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. నవరత్నాల్లో భాగంగా అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలంటే కాబోయే ఎన్నికల్లో తిరిగి వైసిపి ప్రభుత్వాన్ని ఎన్నుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ వెంకట రమణయ్య, సచివాలయ కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ కరుణాకర్ నాయకులు కేశప్ప, మాజీ ఎంపీటీసీ మల్లేష్, నాగిరెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఖరి.. పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం..

గోరంట్లలో ..

ముదిగుబ్బలో..

కదిరిలో ..

కొత్తచెరువులో..

- మోకాళ్లపై అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : కనీస వేతనంతో పాటు ప్రధాన డిమాండ్ల సాధనకై అంగన్వాడీలు చేస్తున్న సమ్మెపై ప్రభుత్వ వైఖరి పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంలా ఉందని సిఐటీయూ కార్మిక సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీరాములు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఓబుళదేవరచెరువు తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో 4వ రోజు సిఐటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు సమ్మె కొనసాగించారు. మోకాళ్లపై నిలబడి నినాదాలు చేశారు. అధికారుల బృందం బలవంతంగా పలు అంగన్వాడీ కేంద్రాలను తెరిపించిన లబ్ధిదారులకు ఒరిగింది శూన్యమని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు రంగమ్మ, మణి మాల, విమలమ్మ, అలివేలమ్మ, ఆదిలక్ష్మి, ఆశీర్వాదమ్మ, విజయమ్మ పాల్గొన్నారు.

నల్ల దుస్తులతో నిరసన ర్యాలీ..

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని కరెంట్ ఆఫీస్ నుంచి తహసిల్దార్ ఆఫీస్ వరకు అంగన్‌వాడీలు నల్లదుస్తులు ధరించి ర్యాలీ చేపట్టారు. నాలుగవ రోజు నిరవధిక సమ్మె నిర్వహించారు. సిఐటీయూ సీపీఎం నాయకులు మాట్లాడుతూ వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత, పదవీ విరమణ ప్రయోజనాలు కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి, నేడు నిలుపుకోకపోవడం అన్యాయమని అన్నారు, వెంటనే అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలోని ఐటీయూ, సిపిఎం నాయకులు ఆటో పెద్దన్న, బండల వెంకటేష్,పోతలయ్య, బాబు, లక్ష్మీనారాయణ, అంగన్వాడి సిబ్బంది మండల అధ్యక్షురాలు రజియా, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి..

విశాలాంధ్ర-కదిరి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దౌర్జన్యకాండ పద్ధతులను నిరసిస్తూ శుక్రవారం అంగన్వాడీ యూనియన్ సిఐటీయూ ఆధ్వర్యంలో నల్లచీరలు ధరించి వేమారెడ్డి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, ఇందిరాగాంధీ సర్కిల్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. సమస్యలు పరిష్కరించకుండా సచివాలయ వీవోఏలతో అంగన్వాడీ సెంటర్లను బలవంతంగా తాళాలు పగలగొట్టి తెరవడం సరైనది కాదన్నారు. అంగన్వాడీలు సమ్మెకు జనసేన పార్టీ నాయకులు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో సిఐటియూ నాయకులు జి.ఎల్.నరసింహులు, జగన్మోహన్, బాబ్జాన్, ఫాజిల్, నారాయణ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాబున్నీసా, నాయకురాల్లు లక్ష్మీదేవి, శారద, సుజాత, సువర్ణ, రామలక్ష్మి, జనసేన పార్టీ నాయకులు భైరవ ప్రసాద్, చలపతి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం

విశాలాంధ్ర-కొత్తచెరువు: అంగనవాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ తెలిపారు. శుక్రవారం అంగన్వాడి వర్కర్లు హెల్పర్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వర్కర్లు హెల్పర్లు కొత్తచెరువు నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు తమకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, అలాగే అర్హులైన అంగన్వాడీ వర్కర్లకు హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అంగన్వాడీ కేంద్రాలుగా మార్చాలని పదవీ విరమణ తరువాత ఇచ్చే డబ్బులు పెంచాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలను తెరిపించి వాలంటరీలతో నడపడం ఎంతవరకు సమంజసం అన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, సిఐటీయూ నాయకులు అంజి, నాగరాజు, ముత్యాలు, లచ్చుమయ్య, పవన్, జనసేన నాయకులు అబ్దుల్లా, తిరుపతి, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు షర్మిల, ఉమాదేవి పాల్గొన్నారు.

దొడ్డిదారిన సమ్మెను నీరుగారిచే ప్రయత్నం మానుకోవాలి

విశాలాంధ్ర-గోరంట్ల: తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు 15 డిసెంబర్ నుండి 23 తేదీ వరకు నిరవధిక సమ్మె నిర్వహిండగా జిల్లా కలెక్టర్ల ద్వారా సమ్మెను నీరుగార్చే చర్యలు చేపట్టడం దుర్మార్గమని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీలను గాలికివదిలేసి మహిళల హక్కులను అణచివేయడం ఎంత మాత్రం సమంజసమని పలువురు అంగన్‌వాడీలే ప్రశ్నించారు. అక్కచెల్లెళ్లని మాట్లాడే మీరు అక్కాచెల్లెళ్లకు ఇలా చేయడం న్యాయంగా ఉందా ఒకసారి ఆలోచించాలని అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్, బాబావలి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులను హింసిస్తున్న ప్రభుత్వం

అగళిలో..

విశాలాంధ్ర - అగళి : ప్రభుత్వ ఉద్యోగులను వైకాపా ప్రభుత్వం తీవ్రంగా హింసిస్తుందని నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆరోపించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సమ్మెకు గుండుమల తిప్పేస్వామి శుక్రవారం సంఘీభావం తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి, సత్యసాయి ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి జయన్న, విశ్రాంత ఉద్యోగి కల్లప్ప, కోడిపల్లి సర్పంచ్ నరసింహమూర్తి పాల్గొన్నారు.

గుడిబండలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుధాకర్..

విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలి.. డీఈఓ

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యార్థులకు మరింత ఉత్తమ బోధన లను ఉపాధ్యాయులు అందించాలని డీఈఓ మీనాక్షి దేవి పేర్కొన్నారు.శుక్రవారం ఆకస్మికంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతుల నిర్వహణను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి, ప్రత్యేక తరగతుల ోధన ఉత్తమ బోధనగా ఉండేటట్లు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఏ ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కావడానికి అవకాశం ఇవ్వరాదని తెలిపారు. బోధనలో ఏవేని పొరపాటు జరిగినయెడల, పరీక్ష ఫలితాలలో తక్కువ వచ్చిన చర్యలు తీసుకుంటామన్నారు ప్రత్యేక తరగతుల నిర్వహణలో ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణులు అయ్యేలా ఉపాధ్యాయులు సేవా భావంతో బాధ్యతతో బోధన చేయాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రత్యేక శిక్షణ తరగతులు మీకు ఎంతగానో ఉపయోగపడతాయని, అందరూ చక్కగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం శైలజ,హిందీ పండిట్ వేణుగోపాలచార్యులు, ఉపాధ్యాయులు ప్రసాద్, రామకృష్ణ ,ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్ర, క్రాఫ్ట్ టీచర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భవనంపై నుండి పడి కార్మికుడు మృతి

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని పాల సముద్రం వద్ద గల నాసిన్ అకాడమీలో భవన కార్మికుడిగా పనిచేస్తున్న ఆలంగిర్ షేక్(26) తండ్రి ఇమాదుల్ షేఖ్ వెస్ట్ బెంగాల్ రాష్ట్రం..ముషీరాబాద్ జిల్లా, మస్జిద్ పర పోస్ట్, పటికబరి గ్రామం, పనులు చేస్తూ భవనంపై నుండి పడి మృతి చెందినట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. పాల సముద్రం వద్ద ఉన్న నాసిన్ అకాడమీలో సివిల్ లేబరుగా పనిచేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా పాటూరి శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ఉపసర్పంచ్ రాజారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు అదుర్స్...
- పాల్గొన్న ఎమ్మెల్యే మాలగుండ్ల, వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-గోరంట్ల: జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్, రైతు విభాగం అధ్యక్షుడు పాటూరి శంకర్‌రెడ్డి 45వ జన్మదిన వేడుకలను శుక్రవారం ఉప సర్పంచ్ రాజారెడ్డి ఆధ్వర్యంలో ఫామ్‌హౌస్ వద్ద ఘనంగా నిర్వహించారు, జన్మదిన వేడుకలలో ముఖ్యఅతిథిగా వైసీపీ జిల్లా అధ్యక్షులు, పెనుకొండ శాసనసభ్యులు మాలగుండ్ల శంకర నారాయణ పాల్గొని కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజారెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో పాటూరి శంకర్‌రెడ్డిని, ఎమ్మెల్యే మాల గుండ్లను సన్మానం చేశారు, ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు, జన్మదిన వేడుకలలో పెద్ద ఎత్తున ప్రజాప్రతి నిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు స్నేహితులు, బంధు వులు పాల్గొని పూలమాలతో ముంచెత్తి శుభాకాంక్షలు తెలిపారు, జన్మదిన వేడుక లలో మాజీ సర్పంచ్ కేవీ.రమణారెడ్డి, ఎంపీపీ ప్రమీల మూర్తి, సర్పంచ్ సరోజ నాగేనాయక్, జెడ్పీ కో ఆప్షన్ డాక్టర్ భాషా, సర్పంచులు శివానంద, ప్రభాకర్‌రావు, చిన్న గంగప్ప, బూదిలీ ఆంజనేయులు, బుల్లెట్ బాబు,వీరనారాయన రెడ్డి,లక్ష్మీ రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, గోవింద రెడ్డి, మండల సచివాలయం కన్వీనర్ సమరసింహారెడ్డి, ఫారూక్, నబి రసూల్, విజయ సింహారెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు శివశంకర్ రెడ్డి, నాగభూషణ రెడ్డి,భాస్కర్ రెడ్డి, మాజిద్, గోవిందరెడ్డి, ఎంపీటీసీ సోమశేఖర్, మల్లికార్జున, వేమారెడ్డి, సిద్దారెడ్డి, రంగారెడ్డి, బక్తర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

వికలాంగ గర్భిణీకి ఆర్థికసాయం అందజేత

- మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ.. - అధ్యక్షుడు తలారి మూర్తి

వికలాంగ గర్భిణీకి ఆర్థిక సహాయం అందిస్తున్న మానవతా సేవ సభ్యులు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరంపట్టణంలోని సత్యసాయినగర్‌కు చెందిన వికలాంగ గర్భిణీ స్త్రీ పేదరాలు కావడంతో రెండవసారి గర్భం దాల్చింది. స్కానింగ్ చేయుటకు డబ్బులు లేకపోవడంతో, సమాచారాన్ని అందుకున్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు తలారి మూర్తి, డైరెక్టర్లు కలిసి ఎల్సికే పురం అర్బన్ హెల్త్ సెంటర్లో మెడికల్ ఆఫీసర్ చంద్రిక ఆధ్వర్యంలో వారికి 3 వేల రూపాయల సహాయాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రిక మాట్లాడుతూ ప్రస్తుతం దివ్యాంగురాలు పుల్లమ్మ రెండవ సారి గర్భం దాల్చి హైరిస్కులో ఉన్నదని తెలిపారు. ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవాలంటే స్కానింగ్ స్థానికంగా సదుపాయం లేకపోవడంతో, వేరేచోట స్కానింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. స్కానింగ్ కోసం ఆర్థిక సహాయం అందించిన మానవతా సంస్థకు డాక్టర్ చంద్రికతో పాటు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. దాతలుగా ముందుకొచ్చిన రామాంజనేయులు, రంగా, మనోహర్‌లను వారు అభినందించారు. కార్యక్రమంలో కార్యదర్శి చిన్నప్ప, డైరెక్టర్లు వేణుగోపాల్, మంజునాథ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మధ్య తరగతి కుటుంబాలకు వంద యూనిట్లు ఉచిత కరెంటు సబ్సిడీ ఇవ్వండి

- రాష్ట్ర వట్రకుల సంఘం నాయకులు

విద్యుత్ శాఖ సీఎండి అధికారి సంతోష్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-ధర్మవరం : మధ్యతరగతి కుటుంబాలకు 100 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ ఇవ్వాలని కోరుతూ విద్యుత్‌శాఖ సీఎండి అధికారి సంతోష్ రావుకు రాయలసీమ వట్ర కుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస నాయుడు, ఉపాధ్యక్షులు రామాంజనేయులు వినతిపత్రాన్ని అందజేశారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కరెంటు సబ్సిడీని అందజేస్తున్నదని కానీ సబ్సిడీ స్లాబును మంజూరు చేయకపోవడం వల్ల గత నాలుగు సంవత్సరాల నుండి రాయలసీమ జిల్లాలో ఉన్న పట్రా కులస్తులు నూరు యూనిట్ల ఉచిత కరెంటు బిల్లును కోల్పోతూ ఉండడం బాధాకరమని తెలిపారు. ఈ సమస్యకు కచ్చితమైన పరిష్కార మార్గంగా రాయలసీమలోని ఐదు జిల్లాల ఎలక్ట్రికల్ సిటీ బోర్డ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ రావుకు కలిసి బాధను చెప్పుకోవడం జరిగిందని తెలిపారు. ఎలక్ట్రిసిటీ బిల్లు సబ్సిడీ విధానాల గురించి సర్కులర్ కూడా పంపామని చెప్పారు. కార్యక్రమంలో కున పూరి రాజా, కొండ నారాయణ, పట్రానాయుల్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 16,డిసెంబర్ 2023

విశ్రాంతి ఉద్యోగుల దినోత్సవం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఈనెల 17వ తేదీన ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల జాతీయ దినోత్సవాన్ని ఉరవకొండ పట్టణంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షులు కె క్రిష్టప్ప, కార్యదర్శి వెంకటస్వామి, కోశాధికారి చెన్నారాయుడు తెలిపారు.శుక్రవారం ఉరవకొండలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు విశ్రాంతి ఉద్యోగుల జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని అనంతరం 70 సంవత్సరాల వయస్సు నిండిన విశ్రాంతి ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉరవకొండ సబ్ ట్రెజరీ అధికారి నాగేంద్రబాబు, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ సుధాకర్, ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ వీరేంద్రనాథ్ తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ జాతీయ దినోత్సవ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విశ్రాంతి ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.

కనీస వసతులు కల్పించండి

విశాలాంధ్ర - పామిడి : పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు అన్ని రకాల వసతులను కల్పించి సేవలు అందించాలని, నిబంధనలు ఉన్నప్పటికీ పెట్రోల్ బంకు ఏర్పాటు చేసిన ఓ పెట్రోల్ బంకులో కనీస వసతులు కరువయ్యాయి. పెట్రోల్, డీజిల్ కొనుగోలుకు వస్తున్న వినియోగదారులకు కనీస వసతులు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. పామిడి మండలంలోని ఎద్దులపల్లి రోడ్డులో భారత్ ఆయిల్‌కు చెందిన ఒక పెట్రోల్ బంకును నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండాల్సిన వసతులు లేవని వినియోగదారులు విమర్శిస్తున్నారు. పెట్రోల్ బంకులో ఫైర్ బకెట్, సిలిండర్స్, తాగునీటి సదుపాయం, టాయిలెట్స్ గదులు, ఆపద వేళ ఫోన్ సదుపాయం, టైర్లలో గాలి ఉచితంగా నింపడం, ఫిర్యాదుల పెట్టె, ఫస్ట్ ఎయిడ్ కిట్ వినియోగదారులు పెట్రోల్, డీజిల్ నాణ్యత తెలుసుకునేందుకు పరికరాలు ఉండాలి,బంకు నిర్వాహకులు మాత్రం కనీస వసతులను మరిచారని పలువురు వినియోగదారులు విమర్శిస్తున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ ఇలాగే ఉన్నాయని తెలియజేశారు.సంబంధిత అధికారులు పరిశీలించి కనీసవసతులను కల్పించాల్సి ఉందని స్థానికులు,పెట్రోల్,డీజిల్ వినియోగదారులు కోరుతున్నారు.

గురుకుల పాఠశాలలో భోజనం పరిశీలన

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల కేంద్రంలోని కస్తూరి గురుకుల బాలికల విద్యాలయంలో మధ్యాహ్న భోజనం యొక్క నాణ్యతను యం.పి.డి.ఓ బాస్కర్ బాబు పరిశీలించి తగు సూచనలను స్పెషల్ ఆఫీసర్‌కి తెలియజేశారు. పరిశుభ్రమైన రుచికరమైన భోజనం అందించి బాలికల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించా లని తెలిపారు. అదేవిధంగా నాడు నేడు ద్వారా జరుగుచున్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్శనలో కార్యాలయ పరిపాలనాధికారి బలరామ రావు, ఐ.కే.పి. సి.సి. వేణుగోపాల్, వెల్ఫేర్ అసిస్టెంట్ నీలా భాయ్, మహిళ పోలీస్ శ్వేత పాల్గొన్నారు.

అంగన్వాడీలకు టీడీపీ మద్దతు

విశాలాంధ్ర - ఆత్మకూరు : మండల కేంద్రంలో అంగన్వాడీ, కార్యకర్తలు చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా వారి సమస్యలను పరిష్కరించాలని ఆత్మకూరు మండల కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించలేని వైసిపి ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, మాజీ జెడ్పిటిసి కుళ్లాయప్ప, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వడ్డే నాగేంద్ర, మాజీ కన్వీనర్ పలమాసి సూరీ, నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు రాజా, రమేష్, ఎస్టీ సెల్ గుజ్జల వెంకటేష్, తెలుగు యువత అంకె ఆనంద్, మహిళా నాయకురాలు పెద్ద లక్ష్మీదేవమ్మ, మైనారిటీ సెల్ బాబా, టిఎన్టియుసి కోట్ల మహేష్, నాయకులు మురళి, పోతన్న తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానంతోనే దేశ ప్రగతి

విశాలాంధ్ర -జె ఎన్ టి యుఏ: విజ్ఞానంతోనే సుసంపన్నమైన దేశ ప్రగతిని సాధించవచ్చునని విద్యానికేతన్ హై స్కూల్ చైర్మన్ ప్రభాకర్, కార్యదర్శి విద్యాసాగర్ పేర్కొన్నారు. శుక్రవారంవిద్యానికేతన్ హైస్కూలు 36 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో విద్యార్థులకు చైర్మన్, కార్యదర్శి , అడ్మినిస్ట్రేటర్ కోములత, ట్రెజరీ విష్ణు, పూల విద్యాసాగర్ మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు పాఠశాలలో వివిధ సాంస్కృతిక, పోటీ పరీక్షలు, క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పాఠశాలలో చదివి ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు, తల్లిదండ్రుల కలల స్వప్నను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తూ ఉన్నట్లు తెలిపారు. సమాజ అభ్యున్నతకు తోడ్పాటున అందించేలా విద్యార్థులలో మేధో సంపత్తి, జీవిత పాఠాలు, బోధన విధానంలో సరికొత్త నూతన వరవడి, మానసిక ఒత్తిడి నియంత్రణ, చిన్నారుల ప్రగతికి కృషి చేస్తూ ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేయండి

విశాలాంధ్ర - ఉరవకొండ : వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉరవకొండ ఎంపీపీ నరసింహులు అన్నారు. శుక్రవారం ఉరవకొండ మండలం రాకెట్ల పిహెచ్ సి కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని అందుకు అనుగుణంగా వైద్య సిబ్బంది కూడా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం ఆయన పీహెచ్సీలో మందులు కొరత పైన,ఆరోగ్య సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివమ్మ, ఎంపీడీవో అమృతరాజు, పెన్నహోబిలం ఆలయ మాజీ చైర్మన్ అశోక్ కుమార్, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు నాగరాజు, పిహెచ్సి డాక్టర్ వెంకటేష్ నాయక్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకురాలు సానే ఉమారాణి జన్మదిన వేడుకలు కార్యకర్తల నడుమ ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మంచి రాజకీయ అవకాశాలు రావాలని వారి కుటుంబం తండ్రి ఎమ్మెల్యేగా అన్న ఎమ్మెల్యేగా పెనుకొండ నియోజకవర్గానికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని కావున మీరు కూడా మంచి ఉన్నతమైన స్థానానికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోయ మురళి కృష్ణ, అశ్వత్తమ, కృష్ణారెడ్డి, ధనంజయ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సమస్యలను పరిష్కరిస్తాం



విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని డిఆర్ఓ కె.కొండయ్య తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో ఉద్యోగుల నుండి పలు వినతి పత్రాలను డిఆర్ఓ స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ నేడు వివిధ సమస్యలతో కూడిన ప్రభుత్వ ఉద్యోగుల వినతులను స్వీకరించిన తర్వాత వాటిని పరిశీలించి ప్రభుత్వ నిబంధన మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ కొండయ్య తెలిపారు. వినతుల వివరాలకు కొన్ని ఇలా ఉన్నాయి. ధర్మవరం చెందిన రెవెన్యూ శాఖ డిప్యూటీ తాసిల్దార్ కృష్ణమూర్తి ఫారిన్ సర్వీసు పై బదిలీ మీద పౌరసరఫరా శాఖ లో ఎంఎస్ఎల్ పాయింట్ నందు ఐదు సంవత్సరాలు గా విధులు నిర్వర్తించానని ప్రస్తుతం ప్రభుత్వ సర్వీస్ నిబంధన మేరకు గడువు దాటినందున తనను తిరిగి మాతృ శాఖ రెవెన్యూ కు బదిలీ చేయవలసిందిగా అర్జెంట్ సమర్పించారు. కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ బి. రామకృష్ణ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 2021 ఏప్రిల్ నుండి సుమారు రూ. 2,55,000 లు మెడికల్ ఎంబర్స్మెంట్ బిల్లుల క్లైములు ద్వారా మంజూరు కావాల్సి ఉందని విద్యాశాఖ కమిషనర్ కు సిఫారసు చేసి తనకు ఈ అంశంలో న్యాయం చేయవలసిందిగా వినతిని సమర్పించారు. ఇదేవిధంగా పలువురు వివిధ సమస్యలపై ఉద్యోగులు డిఆర్ఓకు వినతు లను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు

సమయపాలన లేని మండల స్థాయి అధికారులు

విశాలాంధ్ర-పామిడి: ముఖ్యమంత్రి జగనన్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు చేసి ఎమ్మెల్యేలే ఇంటి దగ్గరికి వస్తుంటే ఎందుకు నిదర్శనం గా చేస్తున్న మండల స్థాయి అధికారులు, జగనన్న మాట తుంగలో తొక్కుతున్న మండల స్థాయి అధికారులు, ప్రభుత్వానికి మచ్చ తెస్తున్న మండల స్థాయి అధికారులు ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి లేదా మండల స్థాయి కార్యక్రమాలకు సంబంధించి మండల స్థాయి అధికారులు విలేకరులకు ముందస్తు సమాచారం ఇవ్వాలి, కానీ పామిడి మండలంలో అధికారులు మాత్రం దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకైనా ఏ సమావేశాలకైనా కనీస సమాచారం ఇవ్వకుండా వచ్చామా వెళ్ళామా అన్నట్టు కార్యక్రమాలను ముగిస్తున్నారు. అంతేకాకుండా కొంతమంది అధికారులు ఫీల్డ్ కు వెళ్ళామంటూ కార్యాలయాలకు రాకుండా దుమ్మా కొడుతున్నారు. గంటలు దాటిన కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు తలుపులు కూడా తెరవడం లేదు, ప్రజలకు సమాచారం ఇవ్వాల్సిన అధికారులే ఇలా ఉండటం నిర్లక్ష్యానికి అద్దం పట్టినట్టుంది. మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-గోరంట్ల: సర్పంచ్ సరోజ నాగేనాయక్ ఆధ్వర్యంలో సి.సి.రోడ్ భూమి పూజ కార్యక్రమం గోరంట్ల మోహన్ రావు కాలనీలో 3,00,000 లక్షల రూ, నిధులు తో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు సర్పంచ్ సరోజ నాగేనాయక్ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమం తో ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ కసిరెడ్డినరసింహారెడ్డి, వార్డు సభ్యులు గంగులీ, రంగారెడ్డి, తులసి కుమార్, రామ్మోహన్, నరసింహమూర్తి, చరణ్,గోపి,బాషా, చౌడిరెడ్డి,గంగాధరప్ప, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర-పెనుకొండ: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుట్టూరు నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను శుక్రవారం నిర్వహించారు దాదాపు 50 నమూనాలను విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించారు .ఈ ప్రదర్శనకు మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్ సుధాకర్ ఎంఈఓ 2 మరియు కియా తరఫున దేవా సందర్శించి నమూనాలను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ నమూనా తయారీలో విద్యార్థులు చూపిన ప్రతిభను ఎంతగానో మెచ్చుకున్నారు. నమూనాలను పాఠశాల విద్యార్థులే కాక గ్రామస్తులు కూడా సందర్శించారు. ఈ నమూనాలను పాఠశాల సైన్స్ టీచర్ అయిన శశిధర్ రావుని ఎంఈఓ లు ప్రధానోపాధ్యాయులు నాగార్జునుడు మరియు ఉపాధ్యాయులు అభినందించడం జరిగినది ఇందులో గెలుపొందిన వారికి మండల స్థాయి ప్రదర్శనకు చేస్తారని ప్రధానోపాధ్యాయులు నాగార్జునుడు తెలిపారు.

పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగిద్దాం

విశాలాంధ్ర-బుక్కపట్నం: రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను త్యాగం చేసి పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగిద్దామని సత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి పురస్కరించుకొని స్థానిక హై స్కూల్ నందు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు చేసిన సేవలను కొనియాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమర నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన గొప్ప మహోన్నత వ్యక్తి అని ఆయన అడుగుజాడల్లో నేటితరం యువత పయనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఉపసర్పంచ్ నారాయణస్వామి, సయ్యద్ బాషా, సుధీర్, పుట్ల మోహన, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మె శుక్రవారం నాలుగవ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా అంగన్వాడీల సిబ్బంది ఉరవకొండలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు అంగన్వాడీలకు కనీస వేతనాలు 26,వేలు తగ్గకుండా ఇవ్వాలి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీని అమలు చేయాలి మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ లుగా మార్చాలిని మినీ వర్కర్లకు ప్రమోషన్ల ఇవ్వాలిని ఐసిడిఎస్ కు బడ్జెట్ ప్రీ స్కూల్ బలోపేతం చేయాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్ లో నిబంధనలు రూపొందించి ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచాలని సర్వీస్ లో ఉండి చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం భీమా ఇవ్వాలన్నారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచడంతోపాటు గ్యాస్ను ప్రభుత్వమే సరఫరా చేయాలని లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేసి 2017 టీఏ బిల్లులు ఇతర బకాయిలు బిల్లుల వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరి ఆందోళనకు సిపిఐ, సిపిఎం పార్టీలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులుపాల్గొన్నారు.

పోరాడుదాం..సమస్యలను సాధించుకుందాం

విశాలాంధ్ర,-శింగనమల: మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం ముందర అంగన్వాడీల సమ్మె నాలుగో రోజు కొనసాగింది. పోరాడుదాం సమస్యలను సాధించుకుందామని అంగన్వాడీల సమ్మెనుద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం అంగన్వాడీలకిచ్చిన హామీలే అడుగుతున్నామని, వాటిని తీర్చకపోగా అంగన్వాడి కేంద్రాల తాళాలను పగలగొట్టి సచివాలయ సిబ్బందితో వాలంటీ ర్లతో సెంటర్లు నడుపుతామనడం ఎంతవరకు సమంజసం అని అంగన్వాడీలు ఉద్యోగస్తులుగా కనపడడం లేదా అన్నారు.కనీస వేతనం 26,000 గ్రాట్యుటీ 5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మా కుటుంబాలను పోషించుకోవడానికి కనీస వేతనం అడుగుతున్నామని అంగన్వాడీలు ఆవేదనను వ్యక్తం చేశారు, సమస్యలు పరిష్కారం అయ్యేవరకు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఉద్యమం ఇంతటితో ఆగదని మా న్యాయమైన కోర్కెలు తీరేవరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు.

చేనేత కార్మికులకు ముద్ర రుణాలు మంజూరు చేయాలి

చేనేత సంఘం కార్యదర్శి వెంకటనారాయణ

విశాలాంధ్ర -సోమందేపల్లి: చేనేత కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా రుణాల మంజూరు చేయాలని చేనేత సంఘ కార్యదర్శి వెంకటనారా యణ డిమాండ్ చేశారు. స్థానిక చేనేత సంఘ కార్యాలయంలో కార్యదర్శి బాలస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నది చేనేతల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం ఒకపక్క పెరిగిన ముడి సరుకు ధరలు పెరిగిన నిత్యావసర ధరలు మరియు పవర్లూమ్స్ దెబ్బకు చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది వీటివలన చేనేత కార్మికుల జీవనోపాధి దెబ్బతిని కార్మికులు అప్పులు చేసి వాటిని తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నారు గత నాలుగు సంవత్సరాలలో సత్యసాయి జిల్లా లో దాదాపు 50 మంది దాకా ఆత్మహత్య చేసుకోవడం జరిగింది కానీ వీరికి ప్రభుత్వం నుండి రావలసిన పరిహారం ఇప్పటికీ అందలేదు కానీ ప్రభుత్వం మాత్రం చేనేత కార్మికులను అన్ని విధాల ఆదుకుంటున్నామని గొప్పలు చెబుతోంది చేనేత కార్మికులకు కేవలం స్వంత మగ్గం ఉన్నవారికి మాత్రమే 24 వేల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకుంది అని అన్నారు ఎన్నికల ముందు నేత కార్మికులకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని అలాగే 45 సంవత్సరాలకే పింఛన్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది కేవలం 24000 వేల రూపాయలు తప్ప కార్మికులకు ఒరిగిందేమీ లేదు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలకు 5 లక్షల రూపాయలు పరిహారం వెంటనే ఇవ్వాలని చేనేత కార్మికులకు ఎటువంటి షూరిటీ లేకుండా రెండు లక్షల వరకు ముద్ర రుణాలు ఇవ్వాలని అలాగే ఎన్ఫోర్స్మెంట్ అధికారులు చుట్టం చూపుగా వచ్చి మూడు నెలలకు ఒకసారి ఒకటో రెండో మగ్గాలు సీజ్ చేసి వారిచ్చే ముడుపులు తీసుకొని వెళ్తున్నారు ఇప్పటికైనా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పవర్ లూమ్స్ మగ్గాలపై నిరంతరం దాడులు జరిపి చేనేత వ్యవస్థ కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలోనాగరాజు,రామంజిఆచారి,సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో గంతులు కట్టుకొని నిరసన

విశాలాంధ్ర-పుట్లూరు: నల్ల బ్యాడ్జి కట్టుకొని ర్యాలీతో తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి నల్ల బ్యాడ్జీలు కండ్లకు గంతులు కట్టుకొని నిరసన తెలియజేసి అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు సమస్యలు పరిష్కరించకపోతే ఇంకా అనేకమైన రూపాలలో కార్యక్రమాలు చేపడతామని ఇప్పటికైనా ప్రభుత్వం సందించకపోతే ఈ సమ్మె ఇలాగే కొనసాగిస్తామని ఏవైతే డిమాండ్ ఉన్నాయే వాటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సూరి, అంగన్వాడీ టీచర్స్ అధ్యక్షురాలు జైలలిత,రమాదేవి,శశికళ, అనంతలక్ష్మి,సిపిఎం మండల నాయకులు వెంకట చౌదరి పెద్దయ్య,భాస్కర, నాగభూషణం, అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల గ్రీవెన్స్ అర్జీలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఉద్యోగుల గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని డిఆర్ఓ గాయత్రిదేవి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో 16 మంది ఉద్యోగుల నుంచి డిఆర్ఓ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సకాలంలో ఎలాంటి ఆలస్యం లేకుండా ఉద్యోగుల అర్జీలకు పరిష్కారం చూపించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, డిసిహెచ్ఓ పాల్ రవికుమార్, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డివిఈవో వెంకటరమణ నాయక్, డ్వామా ఏపీడి నాగరాజు, కలెక్టరేట్ ఏవో శ్రీధర్, స్పందన తహసీల్దార్ మారుతి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల నిరసనకు మద్దతు

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గం అంగన్వాడీ టీచర్లు గత మూడు రోజులుగా తమ డిమాండ్లు పరిష్కరించాలని నిరసన తెలియచేస్తుండగా శుక్రవారం పరిగి మండలంకు చెందిన అంగనవాడి టీచర్లు పరిగి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియచేస్తుండగా సంఘీభావం తెలియచేసి తాసిల్దార్ ని కలసి అంగనవాడి టీచర్ల సమస్యలను తెలియచేసిన సవిత. అదేవిధంగా సోమందేపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద సోమందేపల్లి మండలం చెందిన అంగన్వాడి చెరువు నిరసనతెలియజేశారు. అదేవిధంగా పెనుకొండ మండల కేంద్రంలో రొద్దం పెనుకొండ మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు నిరసన తెలియజేస్తుండగా వారి కి మద్దతుగా సంఘీభావం తెలియజేస్తూ విచ్చేసిన వారందరికీ భోజన వసతి కల్పించిన సవిత ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైను కలిసిన మానవ హక్కుల సంఘ సభ్యులు

విశాలాంధ్ర-కణేకల్లు : మానవ హక్కుల అవగాహన సంఘం వ్యవస్థాపకులు కాశల కోనయ్యా ఆదేశాల మేరకు కణేకల్ పట్టణ నూతన ఎస్సై గా పదవి భాధ్యతలు చేపట్టిన ఆర్. శ్రీనివాసులు ను కణేకల్ మండల మహిళా చైర్పర్సన్ పి.వి.చంద్రమ్మ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లోపి ప్రపంచ మానవ హక్కుల (గ్రా) సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై శ్రీనివాసులు మానవ హక్కుల అవగాహన సంఘ సభ్యులతు మాట్లాడుతూ విధులలో భాగంగా మండలంలో ఎటువంటి గొడవలకు తావులేకుండా ప్రజలు అందరికి సమన్వయ న్యాయం చేస్తూ,అందరికి అందుబాటులో ఉంటానని గ్రా సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో మానవ హక్కుల అవగాహనా సంఘం (గ్రా) మండల చైర్మన్ ఆర్.ఓబులేసు,వైస్ చైర్మన్ మహమ్మద్,జనరల్ సెక్రటరీ నరసింహులు, బిసి సెల్ చైర్మన్ తిప్పేస్వామి, ఎస్సీ, ఎస్టీ చైర్మన్ తిమ్మప్ప,మైనార్టీ సెల్ చైర్మన్ సలీమ్, తదితరులు పాల్గొన్నారు..

అన్నదానం చేసిన రైతుభరోసా ఇంచార్జ్

విశాలాంధ్ర-ఓడీసీ రూరల్: శుక్రవారం మండల కేంద్రానికి అతి సమీపంలో ఎం.కొత్తపల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయంలో 29వరోజు మండల వ్యవసాయ కార్యాలయ ఓడిచెరువు రైతుభరోసా ఒకటవ కేంద్రం ఇంచార్జ్ లలిత కుమార్తె చిన్నారి సాయి సమృద్ధిక పుట్టినరోజు సందర్భంగా ఏఓ ఇలియాజ్ బాషా, కార్యాలయం సిబ్బంది సరస్వతి తో కలసి 393 మంది అయ్యప్పస్వామి మాలధారణ భక్తులకు అన్నదానం భిక్ష సౌకర్యం కల్పించినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు.అయ్యప్పకు పూజలు నిర్వహించి అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రతి యేటా శాశ్వత అన్నదాతలు మాలధారణ భక్తులకు అన్నదానం సౌకర్యం కల్పించడం శుభపరిణామమని, ఆలయంలో బిక్ష పెట్టేందుకు అవకాశం కల్పించిన ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడుకు దాతలు ధన్యవాదములు తెలిపారు.

విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నంద్యాల రోడ్డులో శుక్రవారం ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ చైర్మన్ ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఉయ్యాలవాడ విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి స్వాతంత్ర సమరయోధంలో ఎన్నో త్యాగాలు చేశాడన్నారు. అలాంటి మహనీయుని విగ్రహ ప్రతిష్ట నా చేతుల మీదుగా భూమి పూజ చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను. అలాగే ఇలాంటి వ్యక్తి విగ్రహం నటి నడిబొడ్డున ఉంటే ప్రతి ఒక్కరూ విగ్రహాన్ని చూసి దేశభక్తిని గుర్తు చేసుకుంటారాని నా అభిప్రాయాన్ని తెలియజేస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి

విశాలాంధ్ర-అగళి : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి మండల కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు, ఇంటింటా తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అందించబోయే పథకాల గురించి వారికి వివరించి బుక్‌లెట్ లను వారికి అందజేశారు, ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు 1500 రూపాయలు అమ్మకు వందనం కింద సంవత్సరానికి 15 వేల రూపాయలు రైతులకు పెట్టుబడి నిధి కింద 20 వేల రూపాయలు మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం నిరుద్యోగ యువతకి నెలకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి ఇలాంటివి మరెన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు కావున రాబోయే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలోజడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి, సత్యసాయి జిల్లాఎస్‌సి సెల్ అధ్యక్షులు మంజునాథ్మాజీ, సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి జయన్న ,విశ్రాంత ఉద్యోగి కల్లప్ప, కోడిపల్లి సర్పంచ్ నరసింహమూర్తి, సర్వేయర్ హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ లోకి కొత్త కియా సోనెట్ వరల్డ్ ప్రీమియర్

విశాలాంధ్ర- అనంతపురం : ప్రముఖ మాస్ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా, భారతదేశంలో మొట్టమొదటిగా అత్యధికంగా అమ్ముడవుతున్న రెండవ ఆవిష్కరణ ది న్యూ సోనెట్ యొక్క కొత్త అవతార్ను పరిచయం చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది 10 స్వయంప్రతిపత్త లక్షణాలతో ఏడీఎస్‌ఈ ని ప్యాక్ చేస్తుందనీ, వీటిలో ఫ్రంట్ కొలిజన్ అవాయిడెన్స్ అసిస్ట్ లీడింగ్ వెహికల్ డిపార్చర్ అలర్ట్ లేన్ ఫాలోయింగ్ అసిస్ట్ ఉన్నాయన్నారు. బలమైన 15 హై-సేఫ్టీ ఫీచర్లతో కలిపి, సోనెట్ ఇప్పుడు 25 కంటే ఎక్కువ భద్రతా లక్షణాలను కలిగి ఉందనీ వివారించారు. కొత్త సోనెట్ దాని విభాగంలో 15 ప్రామాణిక భద్రతా లక్షణాలను అందించే ఏకైక కాంపాక్ట్ ఎస్ యూ వి అవుతుందనీ అశాభావం వ్యక్తం చేశారు. కియా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఈఓ తే-జిన్ పార్క్ మాట్లాడుతూ "సెల్టోస్ను అనుసరించి మా విజయవంతమైన భారతదేశ ప్రయాణంలో సోనెట్ ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. అద్భుతమైన ఫీచర్లు మరియు డిజైన్తో భారతదేశంలో ప్రదర్శించబడి, ఇది సరిహద్దులను అధిగమించి, ఇప్పుడు 100 దేశాలకు ఎగుమతి చేయబడుతోందన్నారు. కొత్త సోనెట్ పరిచయంతో కాంపాక్ట్ ఎస్ యూ వి విభాగంలో అగ్రస్థానాన్ని పొందడం మా ఆశయమన్నారు.